ఈమాట
EEMAATA: AN ELECTRONIC MAGAZINE IN TELUGU FOR A WORLD WITHOUT BOUNDARIES

శ్రీ ఖరనామ సంవత్సర బ్రౌన్ పురస్కారం, ఇస్మాయిల్ అవార్డు గ్రహీతలు

రచన: తమ్మినేని యదుకులభూషణ్

నవంబర్ 2011

పద్మలతకు ఇస్మాయిల్ అవార్డు

తెలుగులో ఉత్తమ కవిత్వానికి గుర్తింపుగా ఇస్తున్న ఇస్మాయిల్ అవార్డుకు పద్మలత కవితా సంకలనం “మరో శాకుంతలం” ఎంపికైంది. గడుసైన ఎత్తుగడలు,క్లుప్తత, సకలోద్వేగాలను సమర్థంగా వెల్లడించగల నేర్పు నేటికాలపు కవులనుండి ఈమెను ఎడంగా నిలబెడతాయి. గతంలో పాలపర్తి ఇంద్రాణి, గోపిరెడ్డి రామకృష్ణారావు, గరికపాటి పవన్‌కుమార్, పి.మోహన్,వైదేహి శశిధర్, గండేపల్లి శ్రీనివాస రావులకు ఈ అవార్డ్ లభించింది.

ఈ మాట పాత సంచికల నుండి పద్మలత కవిత ఒకటి: అన్నీ చెప్పగల భాష.

కోరాడ మహాదేవ శాస్త్రి గారికి బ్రౌన్ పురస్కారం

భాషా శాస్త్రంలో ఏడు దశాబ్దాల అవిరళ కృషి పరిశోధనకు గాను శ్రీ ఖరనామ సంవత్సరం బ్రౌన్ పురస్కారానికి కోరాడ మహాదేవ శాస్త్రి గారిని ఎంపిక చేసాము. తెలుగు పరిశోధనా రంగంలో మహాదేవ శాస్త్రిగారు భీష్మపితామహులు అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల తెలుగుకు శ్రేష్ఠభాషగా గుర్తింపు వచ్చింది. ఘనత వహించిన కేంద్ర ప్రభుత్వం ఒక పీఠాన్ని కూడా అనుగ్రహించింది. దీని వెనుక కోరాడ వంటి ఎందరో మహానుభావుల పట్టుదల ఉన్నది. మహాదేవ శాస్త్రిగారు పరిశోధక విద్యార్థిగా గావించిన కృషి తెలుగు చారిత్రక వ్యాకరణంగా రూపు దిద్దుకుంది. ఈ విశిష్ట గ్రంథాన్ని హరప్పా లిపిని అర్థవంతంగా చదివే ప్రయత్నాల్లో ఐరావతం మహదేవన్ వినియోగించుకున్నారు అంటే కోరాడ వారి గొప్పదనం విశదమవుతుంది. అక్కడితో ఆగిపోలేదు వీరి కృషి. దక్షిణాదిన, జర్మనీలో ఆచార్యత్వం వహించి ఎన్నో మేటి గ్రంథాలను రచించి బుధవరుల మన్నన పొందారు. ఐతే, వీరి పుస్తకాలకు పునర్ముద్రణలు రావలసి వుంది. నేటి తరం వీరి రచనలు చదివి స్ఫూర్తి పొందాలి. ఈ డిసెంబర్ 29కి తొమ్మిది పదుల నిండు వయసు లోకి అడుగు పెడతారు కోరాడ వారు. ప్రస్తుతం వారి నివాస స్థానం మద్రాసులో తలపెట్టిన వారి సన్మానానికి ఇదే మా ఆహ్వానం.

జీవిత విశేషాలు: బందరులో జననం (1921), చెన్నపట్టణం ప్రెసిడెన్సీ కాలేజీలో చరిత్ర, ఆర్థిక శాస్త్రాల్లో ఉన్నత విద్య(1944), కొంతకాలం సంబంధిత రంగాల్లో పరిశోధన. తిరిగి కలకత్తా విశ్వవిద్యాలయం లో ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త సునీతి కుమార్ చటర్జీ మార్గదర్శకత్వం, ఉద్దండులైన సుకుమార్ సేన్, క్షితిజ్ చంద్ర చటర్జీల శిష్యరికం. అంతే గాక సర్వ ప్రథమునిగా ఉత్తీర్ణులై బంగారు పతకం, D.Litt పట్టా (1952) పొందారు. తదుపరి అక్కడ మానవ శాస్త్ర విభాగం క్షేత్ర పరిశోధనల్లో పాలుపంచుకొని ఉత్తర ప్రదేశ్‌లో యునెస్కో ప్రాజెక్టులో భాగంగా భోజ్‌పురీ మాండలికాన్ని అధ్యయనం చేశారు. పదేళ్లకు పైబడి అన్నామలై, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో బోధన. జర్మనీలో మూడేళ్ళ పాటు ఆచార్యత్వం. International School of Dravidian Linguistics, Trivendrum కు గౌరవాధ్యక్షత వహించారు.

వీరు వెలయించిన ఉద్గ్రంథాలు, పరిశోధక వ్యాసాలు మచ్చుకు కొన్ని:

Historical Grammar of Telugu(1969) ,Descriptive Grammar of Telugu,(1985) Hand Book of Modern Telugu (1985), వ్యాకరణ దీపిక(1984), ఆంధ్ర వాఙ్మయ పరిచయము, తెలుగు వ్యుత్పత్తి పద కోశము(2003). A Folktale in Western Bhojpuri (1954), Prakrit inscriptions in Buddhic Andhra, Dialectal differences in Eleventh Century Telugu, పాళీ భాషా వాఙ్మయములు, ప్రాజ్నన్నయ శాసన భాషలో గ్రాంధిక వ్యావహారిక భేదములు.

❖ ❖ ❖

పద్మలతతో మాటామంతి

"మరో శాకుంతలం " కవితా సంకలనానికి ఇస్మాయిల్ అవార్డు (2011) లభించిన సందర్భంగా అభిరుచి గల కవయిత్రి పద్మలతతో తమ్మినేని యదుకుల భూషణ్ మాటా మంతి.

మీరు కవిత్వం రాయగలనని ఎప్పుడైనా అనుకున్నారా ?

నేను ఒకనాడు కవిత్వం రాయగలని ఎన్నడూ అనుకోలేదు. ఇంట్లో మంచి సాహిత్య వాతావరణం అయితే ఉండేది. అమ్మమ్మ సందర్భోచితంగా ఎన్నో పద్యాలూ చెబుతూ ఉంటే శ్రద్ధగా వినేదాన్ని. అలాగే నాన్నగారి ముఖతః ఎన్నో విన్నాను. నేను బాగా కబుర్లు చెప్పేదాన్ని. జరిగిన వాటిని రసవంతంగా చెప్పగల నేర్పు ఉండేది. చదువుకొనే రోజుల్లో ఉపన్యాసాలు , చర్చల్లో పాల్గొని మెప్పు పొందాను. కానీ కవిత్వాల వైపు మనసు పోలేదు.

మరి తొలి కవిత ఎప్పుడు రాశారు ??

నాన్న గారి మరణం నన్ను కదిలించింది. నాన్న నాలో మానవత్వాన్ని పాదుగొలిపిన వ్యక్తి. తాను ట్రేడ్ యూనియన్ లీడర్. అర్ధరాత్రి అపరాత్రి ఎవరైనా సరే, సాయం కోరి తలుపు కొడితే ఉన్న ఫళాన లేచి వెళ్ళేవారు. అటువంటి నాన్న లేని ఒక శూన్యం నుండి పుట్టుకొచ్చింది నా తొలి కవిత.

మీకు మీ మీద కవిగా నమ్మకం కలిగిన క్షణం?

కోరాడ మహాదేవ శాస్త్రికి బ్రౌన్ పురస్కారం

భాషా శాస్త్రంలో ఏడు దశాబ్దాల అవిరళ కృషి, పరిశోధనకుగాను శ్రీఖరనామ సంవత్సరం బ్రౌన్ పురస్కారానికి, కోరాడ మహాదేవ శాస్త్రి గారిని ఎంపిక చేశాం. తెలుగు పరిశోధనా రంగంలో మహాదేవ శాస్త్రి గారు భీష్మ పితామహులు అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల తెలుగు శ్రేష్ఠభాషగా గుర్తింపు వచ్చింది. ఘనత వహించిన కేంద్ర ప్రభుత్వం ఒక పీఠాన్ని కూడా అనుగ్రహించింది. దీని వెనుక కోరాడ వంటి ఎందరో మహానుభావుల పట్టుదల ఉన్నది. మహాదేవ శాస్త్రి గారు పరిశోధక విద్యార్థిగా గావించిన కృషి తెలుగు చారిత్రక వ్యాకరణంగా రూపుదిద్దుకుంది. ఈ విశిష్ట గ్రంధాన్ని హరప్పా లిపిన అర్థవంతంగా చదివే ప్రయత్నాలో ఐరావతం మహదేవన్ వినియోగించుకున్నారు అంటే కోరాడ వారి గొప్పదనం విశదమవుతుంది. అక్కడితో ఆగిపోలేదు వీరి కృషి, దక్షిణాదిన, జర్మనీలో ఆచార్యత్వం వహించి ఎన్నో మేటి గ్రంధాలను రచించి బుధవరుల మన్ననలు పొందారు. ఐతే, వీరి పుస్తకాలకు పునర్ముద్రణలు రావలసి వుంది. నేటి తరం వీరి రచనలు చదివి స్ఫూర్తి పొందాలి. ఈ డిసెంబర్ 29కి తొమ్మిది పదుల నిండు వయసులోకి అడుగు పెడతారు కోరాడ. ప్రస్తుతం వారి నివాస స్థానం మద్రాసులో తలపెట్టిన వారి సన్మానానికి ఇదే మా ఆహ్వానం. బందరులో జననం (1921), చెన్నపట్టణం ప్రెసిడెన్సీ కాలేజీలో చరిత్ర ఆర్థిక శాస్త్రాల్లో ఉన్నత విద్య (1994), కొంతకాలం సంబంధిత రంగాల్లో పరిశోధన. తిరిగి కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త సునీతి కుమార్ చటర్జీ మార్గదర్శకత్వం, ఉద్దండులైన సుకుమార్ సేన్, క్షితిజ్ చంద్ర చటర్జీల శిష్యరికం. అంతేగాక సర్వప్రథమునిగా ఉత్తీర్ణులై బంగారు పతకం, డి.లిట్‌పట్టా(1952) పొందారు. తదుపరి అక్కడ మానవ శాస్త్ర విభాగం క్షేత్ర పరిశోధనల్లో పాలుపంచుకొని ఉత్తరప్రదేశ్‌లో యునెస్కో ప్రాజెక్టులో భాగంగా భోజ్‌పురీ మాండలికాన్ని అధ్యయనం చేశారు. పదేళ్లకు పైబడి అన్నామలై, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో బోధన. జర్మనీలో మూడేళ్ల పాటు ఆచార్యత్వం. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్, త్రివేంద్రంకు గౌరవాధ్యక్షత వహించారు.

– తమ్మినేని యదుకుల భూషణ్, న్యూజెర్సీ


బ్రౌన్ 'తెలుగు' సేవలు అపారం

టీ.నగర్,న్యూస్‌లైన్: తెలుగు భాషకు సిపీ బ్రౌన్ చేసిన సేవలు అపారం అని వక్తలు అభివర్ణించారు. ఉద్ధండ భాషా పండితులు, బహుభాషా కోవిదులు ఆచార్య కోరాడ మహా దేవ శాస్త్రికి సీపీ బ్రౌన్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. యువ కవయిత్రి పద్మలతకు ఇస్మాయిల్ పురస్కారం అందజేశారు. కవి, విమర్శకులు తమ్మినేని యదుకుల భూషణ్ (అమెరికా) నెలకొల్పిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమం శనివారం మద్రాసు విశ్వవిద్యాలయం మెరీనా ఆవరణలోని రజతోత్సవ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య జీవీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ అనువాదం, పరిశోధన, నిఘం టు నిర్మాణంలో నిష్ణాతులైన వారికి పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. భూషణ్ యుక్త వయస్సులో ఈ పురస్కారాలు నెలకొల్పి ప్రదానం చేస్తుండడం ప్రశంసించదగిందన్నారు. చారిత్రాత్మక వ్యాకరణంపై ప్రప్రథమంగా పరిశోధన చేసింది కోరాడ మహా దేవ శాస్త్రి యేనని గుర్తు చేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం ప్రారంభమయ్యాక మహాదేవ శాస్త్రి తెలుగు శాఖ ప్రథమ ఆచార్యులుగా పని చేశారన్నారు. ఇంకా వ్యాకరణాన్ని భాషారీత్యా పరిశీలన చేసి ప్రప్రథమంగా పుస్తక రూపంలోకి తీసుకువచ్చిన ఖ్యాతి కూడా మహాదేవ శాస్త్రికే దక్కుతుందన్నారు. రాజధాని కళాశాల తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దేవళ్ళ చిన్ని కృష్ణయ్య మాట్లాడారు. రాజధాని కళాశాల తెలుగు శాఖ విశ్రాంత అధ్యాపకులు ఆచార్య ఎల్‌బీ శంకరరావు మాట్లాడుతూ, తెలుగు సాహిత్య చరిత్రలో 16వ శతాబ్దంలో పింగళి వంశీయులు, 19వ శతాబ్ది ప్రారంభం నుంచి కోరాడ వంశీయులు సువర్ణాలు లిఖించారన్నారు. కవి గరికపాటి పవన్ కుమార్ తన ప్రసంగంలో యువ కవయిత్రి పద్మలత రచించిన మరో స్వాతంత్ర్యం కవితా సంకలనంలోని కవితలను సంక్షిప్తంగా పరిచయం చేశారు. మహాదేవ శాస్త్రి తనయులు కోరాడ సూర్య నారాయణ మాట్లాడుతూ తమ వంశ మూల పురుషులు శ్రీశైలంలో భ్రమరాంబికను ప్రసన్నం చేసుకుని ఏడు తరాల పాటు తమ వంశం పండిత వంశీయులుగా వర్ధిల్లాలని వరం పొందినట్లు తెలిపారు. తన తండ్రికి సిపి బ్రౌన్ పురస్కారం లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. చివరగా పురస్కార గ్రహీత కోరాడ మహాదేవ శాస్త్రి మాట్లాడుతూ మృత ప్రాయ స్థితిలో ఉన్న భాషకు, తెలుగు సాహిత్యానికి సీపీ బ్రౌన్ ప్రాణం పోశారన్నారు. భాష నేర్చుకోవడానికి వ్యాకరణం, నిఘంటువు, భాషా పటిమ ప్రధానమన్నారు. మద్రా సు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ నిర్వహణలో జరిగిన కార్యక్రమం శాఖ అధ్యాపకులు డాక్టర్ విస్తాలి శంకరరావు వందన సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ఐఏఎస్ ఆకెళ్ల రవి ప్రకాష్, భారతి మహిళా కళాశాల పూర్వ అధ్యాపకులు, జనని సాంఘిక సమితి అధ్యక్షులు నిర్మలా పళని వేలు, జనని సాంఘిక సమితి కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, తెలుగు భాషా పరిరక్షణ వేదిక అధ్యక్షులు మూర్తితో పాటు పలువురు తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.



మహాదేవ శాస్త్రికి పురస్కారం అందజేసిన దృశ్యం

ఆచార్య మహాదేవశాస్త్రికి సీపీబ్రౌన్ పురస్కారం





సీపీ బ్రౌన్, ఇస్మాయిల్ పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు, సభకు హాజరైన ప్రేక్షకులు

చెన్నయ్, డిసెంబర్ 10 (ఆన్‌లైన్): ప్రవాసాంధ్రుడు తమ్మినేని యదుకుల భూషణ్ నెలకొల్పిన సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం శనివారం మధ్యాహ్నం మద్రాసు విశ్వవిద్యాలయం మెరీనా ఆవరణంలోని రజతోత్సవ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వర్సిటీ తెలుగుశాఖ విశ్రాంత ఆచార్యులు జీవీఎస్ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే యదుకుల భూషణ్ తన సాహితీ పిపాసను విస్తృత పరచడం సంతోషకరమన్నారు. ఆరు సంవత్సరాలుగా తొలి వచన కవిత ప్రచురించిన నవ కవులకు, సాహిత్య జీవిత ప్రస్థానం సాగించిన లబ్ధ ప్రతిష్టులకు పురస్కారాలు అందజేయడం ముదావహమన్నారు. ఇందులో భాగంగా సీపీ బ్రౌన్ పురస్కారాన్ని ఆచార్య కోరాడ మహాదేవ శాస్త్రికి అందజేశారు. పురస్కారంలో భాగంగా జ్ఞాపికను, 25,116 నగదును నిర్వాహకులు అందజేశారు. తొలి కవిత సంకలనం 'మరో స్వాతంత్ర్యం' రచయిత్రి పద్మలతకు ఇస్మాయిల్ పురస్కారం, జ్ఞాపిక, రూ.10,116 అందజేశారు. పద్మలత తరపున అపరాజిత పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహాదేవశాస్త్రి మాట్లాడుతూ, 22 ఏళ్ల వయస్సులో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవలు మరువలేనివన్నారు. తన సొంత సొమ్ము వెచ్చించి, తెలుగు గ్రంథాలను పరిష్కరించి, ప్రచురించారన్నారు. క్రీస్తుకు పూర్వం 1000 సంవత్సరాల నాడు తెలుగు, కన్నడ, తమిళ భాషలు ఒకే కుటుంబానికి చెందినవన్నారు. తెలుగు, కన్నడ, తమిళ భాషలలోని జానపద సాహిత్యాన్ని క్షుణ్యంగా పరిశీలిస్తే ఈ విషయం గ్రహించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు దేవళ్ల చిన్నికృష్ణయ్య మాట్లాడుతూ, మద్రాసు వచ్చిన తొలి రోజులలో 22 సంవత్సరాల వయస్సులో కోరాడ రామకృష్ణశాస్త్రి, గిడుగు సీతాపతి, తిరుమల రామచంద్ర, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ వంటి పండితుల సహచర్యంలో మెలగడం అదృష్టమన్నారు. బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. అనకువచేత ఔన్నత్యం ప్రదర్శించే కోరాడ మహాదేవశాస్త్రి వంటివారికి ఈ పురస్కారం అందజేయడం సముచితమన్నారు. మరో విశ్రాంత ఆచార్యులు ఎల్‌బీ శంకరరావు మాట్లాడుతూ, కోరాడ మహాదేవశాస్త్రి కుటుంబంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పండిత వంశంలో జన్మించిన మహాదేవశాస్త్రి తండ్రికి తగ్గ తనయుడిగా సాహిత్య పరిశోధనా రంగంలో పేరు పొందారన్నారు. మహాదేవశాస్త్రి అటు గురువుల మన్ననలను, ఇటు శిష్యుల మెప్పును పొందిన ధన్యజీవులన్నారు. కార్యక్రమంలో భాగంగా తమ్మినేని యదుకులభూషణ్, గరికపాటి పవన్ కుమార్, పుదుచ్చేరి ఐఏఎస్ అధికారి ఆకెళ్ల రవిప్రకాష్‌లను నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి తెలు గు శాఖాధ్యక్షులు డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ ప్రయోక్తగా వ్యవహరించగా, ప్రొఫెసర్ డాక్టర్ విస్తాలి శంకరావు వందన సమర్పణ చేశారు.

నేడు మహాదేవ శాస్త్రికి సిపి.బ్రౌన్ పురస్కారం ప్రదానం

చెన్నై, న్యూస్‌లైన్: బహు భాషాకోవిదుడు ఆచార్య కోరాడ మహాదేవ శాస్త్రికి సిపి.బ్రౌన్ పురస్కారాన్ని శనివారం చెన్నైలో అందజేయను న్నారు. కవి, విమర్శకుడు తమ్మినేని యదుకుల భూషణ్ ప్రకటించిన ఈ పురస్కారాన్ని మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ రజతో త్సవ ప్రాంగణంలోని మెరీనా ఆవరణలో జరిగే ఒక సభలో అందజే స్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే ఈ సభకు బీఎస్ఆర్.కృష్ణ మూర్తి అధ్యక్షత వహిస్తారు. మహాదేవ శాస్త్రి 1921లో మచిలీపట్నంలో జన్మించారు. కలకత్తా యూనివర్సిటీలో తులనాత్మక భాషాధ్యయన శాఖాధిపతిగా ఉన్న ఆచార్య సునీతీకుమార్ ఛటర్జీ శిక్షణలో ఎంఏ చదివారు. ఆయన సలహా మేరకు 'తెలుగు వ్యాకరణ చరిత్ర' అనే అంశంలో మహాదేవ శాస్త్రి పరిశోధన సాగించారు. దానిపై డి లిట్ పట్టా పొందారు. ఇరవైకి పైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు. అనంతరం 1957లో అన్నామలై యూనివర్సిటీ భాషా శాస్త్ర శాఖలో అధ్యాపకుడిగా మహాదేవ శాస్త్రి చేరారు. తర్వాత శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీల్లో పనిచేశారు. జర్మ నీలోని కొలోన్ యూనివర్సిటీలో రెండేళ్లు తెలుగుభాషను బోధిం చారు. మహాదేవ శాస్త్రి 1981లో ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం తెలుగు వాఙ్మయ పరిచయం అనే గ్రంథం రచించారు. ఈ నేపథ్యం లో సిపి.బ్రౌన్ పురస్కారానికి ఎంపికయ్యారు.